APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 24-04-2025 | సంపుటి : 15 | సంచిక : 265 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్



క్రికెట్ దిగ్గజం.. జన్మదినం!

2లో

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక



- ఓటు వేసిన 66మంది
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన

మిగతా 2వ పేజీలో...

# నా కేసు కొట్టివేయండి!



- హైకోర్టులో సీఎం రేవంత్ పిటిషన్

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
తనపై విచారణలో ఉన్న కేసును కొట్టివేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి

మిగతా 2వ పేజీలో...

# ఎండ @ 45 డిగ్రీలు



- తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు

మిగతా 2వ పేజీలో...



## బాధిత కుటుంబాలకు ఓదార్పు

అండగా ఉంటామన్న అమిత్ షా

2లో



# ఊరికే వదలం

- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా

మిగతా 2వ పేజీలో...



# పిరికి చర్య

- కాశ్మీర్ నరమేధంపై సుప్రీం ఆగ్రహం
- మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయమానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు

మిగతా 2వ పేజీలో...

# కాశ్మీర్ నరమేధంతో సరిహద్దుల్లో పాక్ దళాలు

2లో

# తెలంగాణ భవన్.. జనతా గ్యారేజ్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్



రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలం దరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవా దాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్

మిగతా 2వ పేజీలో...

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**హైదరాబాద్- నీలగిరివార్త :**
నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ

మిగతా 2వ పేజీలో...




# మీనాక్షి మీటింగ్‌కు రానివారిపై వేటు!

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి

మిగతా 2వ పేజీలో...

# అందరి ఆమోదంతోనే భూభారతి

- అందరి ఆమోదంతోనే భూభారతి
- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



**సూర్యాపేట- నీలగిరివార్త :**
భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వ-రలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
గురువారం
24- 04- 2025



## కాశ్మీర్ నరమేధంతో సరిహద్దుల్లో పాక్ దళాలు

**భారీగా యుద్ధ విమానాల మోహరింపు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడితో మాకు సంబంధం లేదని ప్రకటించింది. ఈ మేరకు పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ప్రకటన విడుదల చేశారు. ఉగ్రదాడిలో ప్రాణనష్టం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ అప్రమత్తమై సరిహద్దులకు యుద్ధ విమానాలను తరలిస్తోంది. సరిహద్దుల వెంట భారీగా సైన్యాన్ని మోహరిస్తున్న పాక్.. కాశ్మీర్ సరిహద్దుకు యుద్ధ విమానాలు తరలిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్ కు తమ మద్దతును ప్రకటించాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎల్ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రయిక్స్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



## క్రికెట్ దిగ్గజం.. జన్మదినం!

**52వ పడిలోకి లిటిల్ మాస్టర్.. నేడు సచిన్ టెండుల్కర్ బర్త్‌డే**

**ముంబయి- నీలగిరివార్త :** భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. భారతరత్నను అందుకున్నాడు. ఇప్పటికీ పిల్లలంతా బ్యాట్ చేతపబడితే సచిన్‌లాగా ఫీలవుతుంటారు. ఈ నెల 24తో 52వ పడిలోకి సచిన్ ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. అతని రికార్డలకు గాను భారతరత్న కూడా వరించింది.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

**న్యాయమూర్తి ఆదేశాలు**

**సంగారెడ్డి- నీలగిరివార్త:** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులఓ లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్‌గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా 14రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

## ఇంజినీరింగ్‌లో రాహుల్‌కు పిహెచ్‌డి

**హైదరాబాద్ - నీలగిరివార్త :**



కొండ సుజాత, రామ్‌చందర్‌ల కుమారుడు కొండ రాహుల్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ అందుకున్నారు. ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్మాణ రంగం.. ఆ ప్రదేశాలలో జరిగే ప్రమాదాలు.. అనే అంశంపై ఆయన పరిశోధనలు చేశారు. 2008 నుండి 2016 వరకు జరిగిన ప్రమాదాల విధానాల ఆధారంగా భవిష్యత్‌లో ప్రమాదాలపై సరైన అంచనా వేయడం జరిగింది. ప్రస్తుతం 2030 సంవత్సరంలో నిర్మాణ రంగం లో జరగబోయే ప్రమాదాలను కొండ రాహుల్ అంచనా వేశారు. ఇందుకు సహకరించిన తన తల్లిదండ్రులకు, గురువులకు , మిత్రులకు కొండ రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులు

**పెద్దపల్లి- నీలగిరివార్త :** అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగళాలు చిక్కాయి. పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎస్ఆర్ఎస్పీ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్.. ఓ ఉద్యోగి సెలవు విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ ప్రకారం.. సదరు ఉద్యోగి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులను పట్టుకున్నారు.

# ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి

**శ్రీనగర్- నీలగిరివార్త :**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రవ-ుత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.






## బాధిత కుటుంబాలకు ఓదార్పు

**అండగా ఉంటామన్న అమిత్ షా**

**శ్రీనగర్ :** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పు-రుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయ-ులేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# అందరి ఆమోదంతోనే భూభారతి

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిసా-ుమన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ త-యారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు-ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు- , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

# మీనాక్షి మీటింగ్‌కు రానివారిపై వేటు!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత



గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

కార్యాల యంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు-వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశా-ారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ- చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు- చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు- చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు-దిట్టమైన ఏర్పాట్లు- చేశారు. ఈరోజు



జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## ఊరికే వదలం

మొదటిపేజీ తరువాయి..

వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొనను న్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బై-సరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

## నా కేసు కొట్టివేయండి!

మొదటిపేజీ తరువాయి..

వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## తెలంగాణ భవన్.. జనతా గ్యారేజ్

మొదటిపేజీ తరువాయి..

జిల్లా నాయకులం దరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపుని చ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## ఎండ @ 45 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి..

పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి..

చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు- సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## పిరికి చర్య

మొదటిపేజీ తరువాయి..

తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గుర-య్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం
24-4-2025




## రాహుల్ ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా రామావత్ బిక్షం రాథోడ్

తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు

పండిట్ జగదీష్ శర్మకు కృతజ్ఞతలు

రాహుల్ ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ ఐడియాలజీని ముందుకు తీసుకెళ్తా

తెలంగాణలో సైతం ఐడియాలజీని బలోపేతానికి కృషి చేస్తా

ప్రియాంక గాంధీ సంగతన్ ఆల్ ఇండియా వర్కింగ్

ఆన్ కాంగ్రెస్ ఐడియాలజీ

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బిక్షం రాథోడ్

నియామకం పట్ల శుభాకాంక్షలు తెలియజేసిన

ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా

నల్గొండ జిల్లా అధ్యక్షుడు తడకమల్ల భిక్షమయ్య

మండల అధ్యక్షులు ముసిని అంజన్




Priyanka Gandhi Sangthan
ALL India - Working on Congress Ideolog
HEAD OFFICE :- M.D.V Road Bikaner, Rajasthan - 334001
National President - Kamaljeet Singh - 7719583810
National Working President Jugal Kishore Upadhyay - 6375130944,8890003491
National General Secretary Agam Whts App Contact No - 6284799700

APPOINTMENT LETTER

REF NO :- TL/C/1004
DATED :- 31/01/2025

NAME :- Ramavath Biksham Rathod [R.B.Rathod]
DESIGNATION :- State President Telangana
WING :- Main Body, Telangana
STATE :- Telangana
PIN CODE - 508248
RECOMENDED BY :- Rupinder Kaur
National Coordinator 6284799700

Dear Ramavath Biksham Rathod [R.B.Rathod] ,

We Are Pleased To Appoint You State President Telangana Main Body in the Priyanka Gandhi Sangthan All India.

We Appreciate The Vision of Our Team By Considering The Previous Hard Work and Dedication Towards The Organization and Its Policies.

We Wish You all The Best and Hope You Will Give Your Best and Coordinate With the Team.

Your Efforts and Sincere Work Will Lead us Towards, To Follow The Path of Congress Party and Its Policies.

Jugal Kishor upadhyay (Sharma)
(National Working President)

Kamaljeet Singh
NATIONAL PRESIDENT

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన రామావత్ బిక్షం రాథోడ్ (ఆర్ బి రాథోడ్) నో రాహుల్ ప్రియాంక గాంధీ సేన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా, ప్రియాంక గాంధీ సంగతన్ ఆల్ ఇండియా వర్కింగ్ ఆన్ కాంగ్రెస్ ఐడియాలజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా రమావత్ రాథోడ్ ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు పండిట్ జగదీష్ శర్మ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారని రామావత్ బిక్షం రాథోడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రామావత్ బిక్షం రాథోడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడడం పట్ల జాతీయ అధ్యక్షుడు పండిట్ జగదీష్ శర్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ ప్రియాంక సేన కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ బిక్షం రాథోడ్ నియామకం పట్ల ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా నల్గొండ జిల్లా అధ్యక్షులు తడకమళ్ళ బిక్షమయ్య దేవరకొండ మండల అధ్యక్షులు ముసిని అంజన్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కాజీపేట రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా జీఎంతో చర్చించిన వరంగల్ ఎంపీ.

కాజీపేట బస్టాండ్ విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలి

మరో మూడు రోజుల్లో కాజీపేట రైల్వే యూనియన్ తో జిఎం సమావేశం.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలను పూర్తి చేయాలని బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎంకు వినతి పత్రం అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గకుండా చూడాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంను కోరారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడలోని లోకో రన్నింగ్ డిపో బదిలీ చేయడం, ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్ లో కొత్త పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం వంటి విషయాలపై రైల్వే జీఎం ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. కాజీపేటలో 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని వరంగల్ ఎంపీ కడియం డా. కడియంకావ్య రైల్వే జిఎం కు వివరించారు.

ఇప్పుడు కీలకమైన కోచింగ్ క్రూ లింక్‌లను రైల్వే అధికారులు బదిలీ చేయాలని నిర్ణయించుకున్నారని, జూలై 14, 2022న జరిగిన జాయింట్ కమిటీ సమావేశంలో రైల్వే అథారిటీ ఇచ్చిన హామీని ఉల్లంఘించి, కృష్ణా, ఎల్‌టిటి, కోణార్క్ మరియు గౌతమి ఎక్స్‌ప్రెస్ లను కాజీపేట నుండి విజయవాడ డిపోకు తలుస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం నుండి ఈ ఎక్స్‌ప్రెస్ లింకులను విజయవాడ నుండి ఆపరేట్ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన ఛార్జ్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఈ లింకును కాజీపేట డిపో వారే అప్ అండ్ డౌన్ రూట్లో నడిపే వారిని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ నాలుగు క్రూ లింకులను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని రైల్వే జీఎంను ఎంపి కోరారు.

అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా కాజీపేట బస్టాండ్ ఏర్పాటుకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎంపి విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేసినట్లు వెల్లడించారు. స్థల నిర్ణయం ప్రకటిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయాలతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ జిఎంను కోరారు.

వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. వరంగల్ ఎంపీ కోరినట్లు డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, కాజీపేట ప్రాముఖ్యతను తగ్గకుండా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని ఎంపీ వివరించారు. మూడు రోజుల్లో రైల్వే యూనియన్ తో సమావేశమై వారి సమస్యలు పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు ఎంపీలు రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి చర్యలను తీవ్రంగా ఖండించిన విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు

విశ్వహిందూ పరిషత్ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



**దేవరకొండ నీలగిరి వార్త**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు అన్నారు. ఉగ్రమూకలు పహల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిష బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలి అంటూ బుధవారం రాత్రి బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ




**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. ఉగ్రమూకలు పహాల్గం లోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలి అంటూ బుధవారం రాత్రి పి ఎస్ ఆర్ సెంటర్ నుంచి వాణిజ్య భవన్ మీదుగా ఎంజిరోడ్ , కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చలమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, విహెచ్ పి కారింగుల ఉపేందర్, రంగరాజు రుక్మారావు, ఈగ దయాకర్, అబీద్, పంతంగి సాలయ్య,పర్వతం శ్రీధర్, పర్వతం సంధ్యారాణి, బైరు విజయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## సీఈసీ ఇంటర్ మొదటి సంవత్సరంలో టాపర్గా నిలిచిన విద్యార్థిని

ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ సెకండ్ ర్యాంక్

సి ఈ సి మొదటి సంవత్సరం 493/500 సాధించిన విద్యార్థిని

జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన కరిపే దీక్షిత

పదవ తరగతిలో సైతం 9. 7 జిపిఏ సాధించిన విద్యార్థిని

అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు

ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



**భువనగిరి నీలగిరి వార్త**

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో భువనగిరికి చెందిన విద్యార్థిని కరిపే దీక్షిత సి ఈ సి విభాగంలో 493/500 మార్కులు సాధించి రాష్ట్ర సెకండ్ ర్యాంక్ , జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిందని కరిపే తల్లిదండ్రులు కరిపే రఘువీర్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె పదవ తరగతి మాంటేసరి హై స్కూల్ భువనగిరిలో పదవ తరగతిలో 9.7 జి పి ఎ సాధించిందని, ఇంటర్ మొదటి సంవత్సరం టైమ్స్ జూనియర్ కళాశాల భువనగిరి లో విద్యను అభ్యసించి స్టేట్ సెకండ్ ర్యాంక్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిందని మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు.

## సమస్య వుంటే తన దృష్టికి తీసుకరండి





వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్మడ్ రిజర్వ్ తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకో వడంతో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్ధతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టి కి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్.ఐ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఉగ్ర దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

లిజమ్ము కాశ్మీర్ పెహల్గం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తు కొవ్వతుల ర్యాలీ ఉగ్రదాడికి నిరసనగా బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి చౌరస్తాలో పాకిస్థాన్ జెండాను దగ్ధం చేసిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా లోని పెహల్గంలో నిన్న పర్యాటకుల పై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తు కొవ్వతుల ర్యాలీ తో నిరసనగా తెలిపి అమరులైన హిందూ బిడ్డలకు నివాళులు అర్పించడం జరిగింది పాకిస్థాన్ జెండాను దగ్ధం చేశారు సభ్య సమాజం ఈ దాడినీ తీవ్రంగా ఖండిస్తోంది అని ఇది పనికిమాలిన చర్యగా సమాజం చూస్తోంది అని పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ట అని ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ లో పాకిస్థాన్ నిప్పులు పోస్తోంది అని భారత్ ను దెబ్బతీయాలని పాక్ చూస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకున్నట్లే అని పాకిస్థాన్ మా సహనాన్ని పరీక్షిస్తుంది అని ఈ ఘటనకు ప్రతీకారం ఉగ్రమ్మూకల చావేనని ఈ సందర్భంగా తెలియజేశారు 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్‌లో భాగమేనని ప్రధాని నరేంద్ర మోడీ చాటి చెప్పారు కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది అలాంటి చోట ఉగ్రవాదుల దాడి చేయడం అమానుష చర్య అని భారత సహనాన్ని పరీక్షిస్తే పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదు అని భారత ప్రజలను ఈ ఘటన గాయపరిచింది అని ఈ దారుణమైన చర్యకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని న్యాయం ముందు నిలబెట్టి శిక్షిస్తామని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే ప్రకటించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 30 మంది అమాయక ప్రజలు మృతికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి ఎల్కతుర్తి మండల పక్షాన తెలుపుతున్నాము అని అన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలోనే 25వ వసంతంలోకి అడుగుపెట్టబోతున్న బిఆర్ఎస్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

రజతోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఎల్కతుర్తి మండలానికి విచ్చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 24 సంవత్సరాల కిందట ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి తర్వాత 14 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రజలని ఎక్కడికక్కడ సమీకరించుతు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను జాతీయ రాజకీయ వ్యవస్థకు దేశంలోని వివిధ సమూహాలకు ఎప్పటికప్పుడు 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో వివరిస్తూ ప్రతి సమస్య మీద పోరాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా బోధించు సమీకరించి పోరాడు అనే తత్వాన్ని సంపూర్ణంగా ఆచరణలోకి తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలోనే తెలంగాణను సాధించాలనే నినాదంతో 2001 ఏప్రిల్ 27 నాడు పురుడు పోసుకున్న సంస్థ బిఆర్ఎస్ ఈ బిఆర్ఎస్ అనే పార్టీకి ఒక విశిష్టత ఒక ప్రత్యేకత ఉంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశానికి ఎన్నో రాజకీయ సంస్థలు ఎన్నో ఉద్యమ సంస్థలు పుట్టినాయి అదే స్థాయిలో మాయమైపోయినాయి కానీ ఒక అధికార పార్టీగా



ఒక ఉద్యమ పార్టీగా ప్రతిపక్ష పార్టీగా ఇన్ని పాత్రల్లో 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న విశిష్టత బిఆర్ఎస్ పార్టీకే ఉంది అని గుర్తు చేస్తూ సభ ప్రారంభం మొదలు ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం సభకు నాలుగు దిక్కుల నుండి వచ్చే వాహనాలకు ఎక్కడో దూరాన కాకుండా దగ్గర్లోనే పెద్ద వాహనాల కైనా చిన్న వాహనాల కైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యాన్ని తీర్చిదిద్దడం జరిగింది ఇరుకు రోడ్లు వంతెనల దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ యంత్రాంగాన్ని దృష్టిలో పెట్టుకొని 2000 మంది వాలంటీర్లతో పోలీస్ యంత్రాంగానికి కొంత భారం



తగ్గడానికి ప్రయత్నం చేస్తున్నాం 24వ వసంతం పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ ఏ రాజకీయ లబ్ధి కోసం కాదని ఈ రజతోత్సవ సభను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎన్నడూ లేనివిధంగా బండెనుక బండి అన్నట్టు సుమారు 2000 ఎడ్లబండ్లు ఈ రజతోత్సవ సభ కోసం ఇప్పటికే కదిలాయని కరెంటుతో సభకు ఎలాంటి అంతరయం కలుగకుండా సుమారు 200 జనరేటర్లు అందుబాటులో ఉన్నాయని అట్లాగే ప్రథమ చికిత్స కోసం మెడికల్ క్యాంపులు టాయిలెట్స్ సిద్ధం చేస్తున్నామని సుమారు 1300 ఎకరాలలో జరిగే సభ కోసం పనులు అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.

# దవాఖానాలలో పేషెంట్లకు స్వీట్లు,పండ్లు పంపిణీ



ఏజీఎం తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 23:

శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాల సందర్బం గా ఆల్ ఇండియా లెవెల్స్ లో తెలంగాణ విద్యార్థులు సాధించిన మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు 10 ర్యాంకులు,అలాగే 500 లోపు 31 ర్యాంకులు సాధించి న సందర్బంగా భారీ ర్యాలీ నిర్వహించి పలువురికి స్వీట్స్ అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాల ఏ,జి,ఎం, తాటి రాంబాబు,డీన్ బాల కృష్ణ,మెదక్ జిల్లాఇంచార్జ్ యమ్.వి.రాంబాబు మాట్లా డుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు, విద్యార్థిని,విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచు కోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలో భాగంగా బుధవారం మెదక్ జిల్లాలో ర్యాలీ నిర్వహించి,పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు శ్రీ చైతన్య విద్యా సంస్థలలో చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏరియా ఇంచార్జ్ ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,ఎంఈఓ లు రామయ్య, సాయిలు, సిబ్బందితో పాటు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ పట్టణానికి చెందిన"గుండ" "వేయిగండ్ల వారి" మరియు లింగంపల్లి గ్రామానికి చెందిన "కస్ప" సామ వారి రుద్రంగిలో జరిగిన చెప్యాల వారి కోడుముంజ గ్రామానికి చెందిన "పెద్ది "వారి వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు వేములవాడ పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాజంపేట విద్యార్థిని విశ్వామితి రాష్ట్ర టాపర్



బిక్కనూర్ (రాజంపేట) ఏప్రిల్ 23 (నీలగిరి వార్త)

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థిని విశ్వామితి అద్భుత విజయం సాధించారు. హైదరాబాద్‌లోని ఎస్.ఆర్ గాయత్రి కళాశాలలో చదువుతూ, 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఈ విద్యార్థిని తన అసాధారణ ప్రతిభతో జిల్లాకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డిలో ఎస్.ఆర్ విద్యా సంస్థల జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీకాంత్ విశ్వామితిని ప్రత్యేకంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో విశ్వామితి యొక్క కఠోర శ్రమ, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, విశ్వామితి యొక్క ఈ విజయం మా సంస్థకు గర్వ కారణం. ఆమె పట్టుదల మరియు అధ్యయన నైపుణ్యం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలవడం గొప్ప విషయం. విశ్వామితి మా జిల్లాకు తిరుగులేని కీర్తిని తెచ్చింది అని కొనియాడారు. తన విజయానికి సంబంధించి విశ్వామితి, తన గురువులు, తల్లిదండ్రులు సతీష్ కుమార్, శ్రీపర్ణ, మరియు ఎస్.ఆర్ గాయత్రి కళాశాల సిబ్బంది అందించిన మార్గదర్శనానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు

**రాజన్నకు కోడే ముక్కు ప్రత్యేక పూజలు**

**ఆలయం ముందు కేక్ కటింగ్ చేసి సంబరాలు**

**జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బుధవారం పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి చల్మెడ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నా మన్నారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలాస నరేందర్ మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్ సిరిగిరి చందు మారం కుమార్ గోలి మహేష్ కుమ్మరి శ్రీనివాస్ జోగిని శంకర్ నాయకులు నీలం శేఖర్ మల్లేశం వెంగళ శ్రీకాంత్ గౌడ్ ముద్ర కోల వెంకటేశం కమలాకర్ రెడ్డి అంజద్ పాషా గుడిసె సదానందం మాడిశెట్టి కృపాల్ చేపూరి రవి పైడి శ్రీనివాస్ పోతు అనిల్ కుమార్ వెంకట్ రెడ్డి రవిచంద్ర గౌడ్ సయ్యద్ బాబా రఫీక్ దేవరాజు బత్తుల







మహేందర్ సంతోష్ పార్వతి మహేష్ సాయి ప్రమోద్, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్లో జరిగిన దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు మైలవరపు ప్రవీణ్ కుమార్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జమ్మూ కాశ్మీర్లో నిన్న జరిగిన ఉగ్ర దాడి లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ ఈరోజు అనగా బుధవారం సాయంత్రం 5:30 నిమిషములకు లాడ్జి సెంటర్ నుండి శంకర్ విలాస్ వరకు ర్యాలీ జరుగును. కావున మనమందరం ఈ ర్యాలీలో పాల్గొని ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలపాలని కోరుతున్నాం అని తెలియజేస్తూ ఈకార్యక్రమంలో పాల్గొన్న చెరుకూరి తిరుపతిరావు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు .మరియు బిజెపి సీనియర్ నాయకులు మైలవరపు ప్రవీణ్ కుమార్ .

# ఎలక్ట్రిక్ స్కూటీ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్









నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**శ్రీమంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ మంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించారు. షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్ శ్రీనివాసును గజమాలతో సత్కరించి సన్మానించారు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవస్థను కాలుష్యాన్ని నిర్మూలించడానికి పెట్రోల్ కంట్రోల్ చేయడానికి ఎలక్ట్రికల్ బైకు ఎంతో ముఖ్యమని ఆది శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని కరుణాకర్ వేములవాడ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మద్ది సత్యనారాయణ కొత్త అనిల్ కుమార్ కాంగ్రెస్ యూత్ నాయకులు ఆది కార్తీక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ ఆటో కన్సల్టెన్సీ యూనియన్ అధ్యక్షుడు ఆడేపు మల్లేశం మాజీ కౌన్సిలర్ తూమ్ మధు ఎన్యుజెఐ ప్రెస్ అధ్యక్షుడు కోడం కనకయ్య కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు అంబాటి చందు నెహ్రూ బిల్లా కృష్ణ గెంట్యాల రమేష్ బత్తుల నాగరాజు చేట్ పల్లి మల్లారెడ్డి భోగ వేణు మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటాపుర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళకు శ్రీమంతాలు




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

వెంకటాపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. సెక్రెటరీ ప్రసాద్, టీచర్ సృజన,అంగన్వాడీ మంజుల , ఏ ఎన్ ఎం ఇందిరా, ఆశ వర్కర్ హసీనా పాల్గొన్నారు.

# కాశ్మీర్లోని పాహెల్గాం దాడిని ఖండించిన తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా

నీలగిరి వార్త :



జమ్ము కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం పహేల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనికి కారకులైన ఎవరిని వదిలిపెట్టొద్దని తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి లోనయ్యానని కేంద్ర ప్రభుత్వం బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని సుజాత గుప్తా తెలియజేయడం జరిగింది.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 29 రోజుల హుండీ

**ఆదాయం రూ.2కోట్ల,1లక్ష,53 వెయిల,852లు**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు ఆలయ ఓపెన్ స్లాబ్ యందు నిర్వహించగా 29 రోజుల హుండీ ఆదాయం రూ.2కోట్ల, 1లక్ష,53 వెయిల,852 లు మిశ్రమ బంగారం 184 గ్రాములు వెండి 12 కిలోల 300 గ్రాములు గా వచ్చింది.హుండీ లెక్కింపు ఆలయ ఈ.ఓ కె.వినోద్ రెడ్డి పర్యవేక్షణలో మరియు సహాయ కమిషనర్ కార్యాలయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలనలో నిర్వహించారు. ఆలయ సిబ్బంది శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు హుండీ వెంపకమునందు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న సేవలో రాజన్న జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాజడ్జి శ్రీమతి పి నీరజ కి వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జ్యోతి కిరణ్మయి ఆలయ ఈఓ కె వినోద్ లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చక స్వాములు జిల్లా జడ్జి కి పూర్ణ కుంభ స్వాగతం పలికారు రాజన్న స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## పోట్లి మహారాజ్, హనుమాన్ దేవాలయ కమిటీల ప్రమాణ స్వీకారం

- చైర్మన్లుగా ప్రసాద్ గౌడ్, భీమలింగం

- పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు / ఏప్రిల్ 23 :**
తాండూరులో పోట్లి మహారాజ్, హనుమాన్ దేవాలయ కమిటీల ప్రమాణ స్వీకారం చేపట్టారు. బుధవారం తాండూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయ నూతన చైర్మన్ ఎస్. ప్రసాద్ గౌడ్, సీతా రాంపేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ గా భీమలింగంలతో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ప్రశాంగించారు. నూతన పాలక వర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరేందర్, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ స్వప్న పరిమల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం అంతం కావాలి



**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...**
కోదాడ పీ.ఏ.సీ.ఎస్ ఛైర్మన్ ఓరుగంటి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం కోదాడ మండలంలో ఉన్న గుడిబండ లో జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం ప్రాంతంలో యాత్రికులు పై జరిగిన ఉగ్రదాడి ని ఖండిస్తూ,నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుడిబండ కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి, రాధాకృష్ణ, ఓరుగంటి రామకృష్ణ రెడ్డి , పులి తిరుపతి బాబు, వెంకటేష్ రెడ్డి, వెంకీ,వీరనాగు, సతీష్ రెడ్డి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ



**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా.**
కోదాడ లోని శ్రీ విద్యా, కవిత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించడం జరిగింది.ఎం.పీ.సీ లో ఎం.గాయత్రి 992 మార్కులు,వై.ప్రహర్షని 991 మార్కులు,సీ.హెచ్.కావ్య 990, శీలం శ్రావ్య,990, బై.పీ.సీ లో కే.సౌమ్య,980, జూనియర్ ఇంటర్ లో ఎం.పీ.సీ లో వైష్ణవి 465, ఎస్కే.సైఫా 464, నరేందర్ 463, బీ.జాహ్నవి 462 మార్కులు సాధించారు. ఇట్టి విద్యార్థులు కు శ్రీ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు,కవిత కళాశాల ప్రిన్సిపాల్ గద్దె రఘు ,కరెస్పాండెంట్ మాదాల శ్రీదర్ విద్యార్థులు ను అభినందనలు తెలిపారు..

## ఎలక్ట్రిక్ స్కూటీ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### శ్రీమంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ మంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ప్రారంభించారు. షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్ ఎంఎల్ఏ ఆది శ్రీనివాసు ను గజమాలతో సత్కరించి సన్మానించారు ఆది మాట్లాడుతూ ప్రస్తుత వ్యవస్థను కాలుష్యాన్ని నిర్మూలించడానికి పెట్రోల్ కంట్రోల్ చేయడానికి ఎలక్ట్రికల్ బైకు ఎంతో ముఖ్యమని ఆది శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని కరుణాకర్ వేములవాడ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మద్ది సత్యనారాయణ కొత్త అనిల్ కుమార్ కాంగ్రెస్ యూత్ నాయకులు ఆది కార్తీక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ ఆటో కన్సల్టెన్సీ యూనియన్ అధ్యక్షుడు ఆడేపు మల్లేశం మాజీ కౌన్సిలర్ తూమ్ మధు ఎన్యుజెఐ ప్రెస్ అధ్యక్షుడు కోడం కనకయ్య కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు అంబాటి చందు నెహ్రూ బిల్లా కృష్ణ గెంట్యాల రమేష్ బత్తుల నాగరాజు చేట్ పల్లి మల్లారెడ్డి భోగ వేణు మహేష్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం

### సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవం



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ మాట్లాడుతూ,దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహా పాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడి దారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడిఅనిఅన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ, పర్యావరణంలో 108వ, పత్రిక స్వేచ్ఛలో 150వ స్థానంలో ఉన్నదని యుఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత, సి పి ఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు పి మల్లేష్, ఏ ఐ కే ఎమ్ ఎస్ జిల్లా నాయకుడు రాములు, పి డి యు.జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. శ్రీనివాస్, రాజేష్ , శ్రీకాంత్, అశోక్ , శివన్న, ప్రభావతి, వరమ్మ, మహేందర్, మాణిక్యం ,తదితరులు పాల్గొన్నారు.

## ఇదీ మానవత్వంపై దాడి

### పహిల్గాం ఘటనపై తీవ్ర విచారం

### సి పి ఐ రామ కృష్ణ



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడిగా రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి సిపిఐ రామకృష్ణ పేర్కొన్నారు. పహిల్గాం ఘటనలో ఉగ్రవాదులు అమాయక పర్యటకులను దారుణంగా చంపడం తీవ్రమైన నేరమని సిపిఐ రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది టూరిజానికి, ఎకానమీకి సంబంధించిన వ్యవహారం కాదు, మానవత్వానికి మచ్చ అని ఖండించారు. అందరూ సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం" అని అన్నారు. టూర్జిస్టుల తప్పేమిటి? ఇక్కడ పర్యటించడానికి వచ్చారు. పర్యాటకులు, వారి కుటుంబాలకు తాము సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ దాడుల్లో దాదాపు 30 మంది వరకు మృత్యువాత పడ్డారని మరి ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన చెందారు. ఉగ్రదాడులకు ప్రతిగా ఆర్మీ తీసుకునే చర్యలకు తామంతా అండగా నిలుస్తామని తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదని, అవసరమైతే తామంతా ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఆర్మీకి బాసటగా నిలుస్తామని, మానవతావాదానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ దుఃఖం మరియు ఆగ్రహ సమయంలో ఉగ్రవాదుల స్థానం ఎక్కడ ఉందో చూపించడానికి ప్రపంచం మొత్తం కలిసి రావాలని ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి ఇటువంటి ఉగ్రవాదం ప్రపంచంలో ఎక్కడైనా ఉంటే దానిని తుంచి వేయాలని ఈ అవమానియా ప్రవర్తన ద్వారా అమాయక ప్రజల జీవితాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధితుల కుటుంబాలకు ఆత్మస్థైర్యం కోసం అందరూ ప్రార్థించాలని సిపిఐ రామకృష్ణ కోరారు.

## హైదర్ నగర్ నిజాంపేట్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

### దాడికి ప్రతి దాడి- తగిన మూల్యం కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
జమ్ము కాశ్మీర్లో అత్యంత భయంకరంగా దాడులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలు బలిపొన్నందుకు నిరసనగా టెర్రలిస్టులను హెచ్చరిస్తూ నియోజకవర్గ సీనియర్ నాయకులతో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ జమ్ము కాశ్మీర్ లో నిన్న జరిగిన కాల్పుల్లో పహల్గామ్ పర్యటిస్తున్న టూరిస్టులపై ఉగ్రవాదులు పాల్పులు జరుగుతూ ముఖ్యంగా మగవాళ్లను వారి గుర్తింపు కార్డ్లను చూసి పేర్లు, మతం నిర్ధారించుకుని కాల్చి చంపడం పిరికిపంద చర్యగా రవికుమార్ యాదవ్ భావించారు.
ఈ దాడిలో వారం క్రితమే పెళ్లి చేసుకుని పర్యటనకు వెళ్లిన ఐఏఎస్ ఆఫీసర్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఆఫీసర్, కూడా ఉన్నట్లు సమాచారం కాకుండా తెలుగు రాష్ట్రానికి సంబంధించిన వారు ఉండటం విశేషం
ఈ టెర్రరిస్టు దాడిని ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు దీనికి కారణమైన వారిని కచ్చితంగా శిక్షించాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ప్రధానితో మాట్లాడి తమ సంఘీభావం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.ఈ సంఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రి అమీషా హుటాహుటిన శ్రీనగర్ ఈ చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి నిందితులను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు కాకుండా దేశ ప్రధాని తన దుబాయ్ పర్యటనను మధ్యంతరంగా ముగించుకొని దుబాయ్ నుంచి ఇండియాకు ఉగ్రవాదుల చర్యలను తిప్పి కొట్టాలని ఉన్నతాధికారులకు సూచించారు ఈ కాల్పుల్లో ప్రాణాలు పోలిపోయిన కుటుంబీకులకు, తీవ్రంగా గాయాలపాయలైన క్షతగాత్రులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారని మీడియా ముఖంగా తెలియపరిచారు.
ఇక్కడ మనమేమో, భాష, కులం, హిందీ మరాఠీ బెంగాలీ, తెలుగు ,కన్నడ ,అంటూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి కులాలంటూ ఒకరినొకరు దూషించుకుంటున్నాం, వాడేమో నీ పేరు తెలుసుకుని హిందూ మతమా కాదా అని కాల్చి చంపేస్తున్నారు. ఇప్పటికైనా కులగజ్జిగాళ్లకు అర్థం కావాల్సింది హిందువులంతా ఏకమై ఆ మతోన్మాదుల చర్యలను తిప్పుకొట్టాలని కోరారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి ప్రజా క్షేత్రంలో ఉరితీయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్రావు, రామరాజు, కేశవులు, మని భూషణ్, నర్సింగ్ యాదవ్, నాగులు గౌడ్, నరసింహ చారి, వీరాచారి ,సునీల్ రెడ్డి, అరుణ్ కుమార్ ,వేణుగోపాల్ యాదవ్ ,డాక్టర్ వంశీ రెడ్డి, నర్సింగ్ రావు, గోపాల్ రావు, మహేష్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి ఎత్తరి రమేష్,ఆకుల లక్ష్మణ్, శేషయ్య , రాజు శెట్టి ,బాలాజీ ,శంకరయ్య నామాల శ్రీనివాస్,ఆంజనేయులు యాదవ్, డాన్స్ కృష్ణ , బాలకృష్ణ , రాయల్, విష్ణువర్ధన్ , విజేందర్ రెడ్డి ,సురేష్ ,చాంద్ స్రవంతి ,లలితా రెడ్డి, సైదమ్మ, మమత, జ్యోతి ,రేణుక మొదలగు వారు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది చేరికలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు. 17వ వార్డు జాతర గ్రౌండ్ లో యువనాయకుడు బచ్చు వంశీకృష్ణ ప్రతాప రామకృష్ణ సమక్షంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో దాదాపు 100 మందికి పైగా యువకులు మహిళలు తో కలిసి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మరియు బండి సంజయ్ ఆశయాల కనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలు లక్ష్యంగా పార్టీ బలోపేతం చేయడానికి యువకులు పెద్ద ఎత్తున వంశీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీలోకి రావడం చాలా ఆనందం అన్నారు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ చాలా శుభదినం వేములవాడలో నా అధ్యక్షతన మొదటిసారిగా పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కావడం ఇకముందు కూడా ప్రతి వార్డులో బిజెపి బలపడడానికి యువతను పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ వార్డు ముఖ్యులు గుంటి కనకయ్య కోల మారుతి దన్ను పార్టీ పట్టణ కార్యదర్శి జవాజి రాజశేఖర్ మరియు పట్టణ కమిటీ సభ్యులు 17వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్



ఈ కార్యక్రమంలో టి జిసిఇటి–2025 ఐదవ తరగతి. గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోస్గి భారతమ్మ చైర్మన్ అమ్మ ఆదర్శ పాఠశాల,పోలేపల్లి చంద్రయ్య మాజీ సర్పంచ్,కోస్గి అమృతయ్య మండల కాంగ్రెస్ నాయకులు, బెందుర్ రాములు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టపాటి శ్రీశైలం ఆర్మీ జవాన్, నంచర్ల నర్సింలు దంపతులు, బొల్లు కేశవులు, కోస్గి వెంకటేష్ గౌడ్ దంపతులు, దానగాళ్ల రాజు, కోస్గి మొగులయ్య, పర్వతపురం పెద్ద అంజయ్య, కొండ కిష్టయ్య, కొండ అనంతయ్య, మట్టం రాములు, బొల్లు బాలయ్య, అనంతయ్య, లింగంపల్లి రమేష్, దానగాళ్ల హన్మమ్మ , దానగాళ్ల మాధవి, కోస్గి లక్ష్మమ్మ, నంచర్ల అనంతమ్మ, లింగంపల్లి పావని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య,మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

## కాశ్మీర్లోని పాహెల్గాం దాడిని ఖండించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్:ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**నీలగిరి వార్త :-**
జమ్ము కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం పహేల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనికి కారకులైన ఎవరిని వదిలిపెట్టొద్దని తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి లోనయ్యానని కేంద్ర ప్రభుత్వం బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ గుప్తా తెలియజేయడం జరిగింది.

## జిల్లా కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పాల్గహం లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఉగ్రవాదులు యాత్రికుల పై దాడి చేసేటప్పుడు వారిని హిందువులుగా గుర్తించి హిందువులను మాత్రమే దాడి చేసి చంపి, ప్రధానికి హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు చెప్పడాన్ని ప్రతి హిందువు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రాంతాల పేరిట, కులాల పేరిట, భాషల పేరిట హిందువుల విడి పోతే, ఉగ్రవాదులు మాత్రం ఏ ప్రాంతం, ఏ భాష, ఏ కులము అని చూడకుండా కేవలం హిందువులు అయితే చాలు వారిని చంపేశారని ఇకపై అయినా హిందువులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఉగ్ర దాడి నీ ఉపేక్షించేది లేదని సాధ్యమైనంత తొందరలోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇంతకు రెట్టింపు ప్రతీకార దాడులు జరుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, నక్సలైట్లను అణిచివేయటానికి పక్కా ప్రణాళిక తో ముందుకు పోతుందని, కాంగ్రెస్ మరియు కొన్ని ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అయినప్పటికీ త్వరలోనే భారత దేశంలో ఉగ్రవాదులను తుదముట్టిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేందర్, సంతోష్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, మహేష్, రాజేష్, భూమేష్, రాజ గోపాల్, బలమని, గుణేందర్, లక్ష్మిపతి, రవీందర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## గిరిజన బాలికల రెసిడెన్షియల్ గురుకుల సి ఓ ఈ కళాశాల విద్యార్థినీల ప్రభంజనం



దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వం అందించేటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థినీలు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ గిరిజన బాలికల గురుకుల రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కళ్యాణి అన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల కావడంతో తమ కళాశాల నుండి కే అఖిల బైపిసి విభాగంలో 996 /1000మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేస్తుందని మరొక విద్యార్థిని జయ కృష్ణవేణి ఎంపీసీ మొదటీ సంవత్సరంలో 467/470 మార్కులు సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సి ఓ ఈ కళాశాలగా ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల సమిష్టి కృషి వల్ల మంచి ఫలితాలు సాధించాలని అందుకు సహకరించిన రాష్ట్ర ఓఎస్డి శ్రీనివాస్ రెడ్డి సెక్రటరీ సీత లక్ష్మి నలగొండ ఆర్ సి ఓ. బలరాం నాయక్ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు విద్యార్థిని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .

## ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 23

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో,కోదాడ పట్టణానికి చెందిన,మారగాని నాగరాజు,ఉష దంపతుల కుమారుడు మారగాని జీవన్ పుట్టినరోజు సందర్భంగా నేడు ఆశ్రమంలో అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మిత్రులు కోండ్రు గోపీనాథ్. పాల్గొని అన్న వితరణ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ,అన్నదానం పుణ్యకార్యమని ప్రతి ఒక్కరు ఇలా వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలాంటి ఆశ్రమాలలో ఉన్న అనాథలకు వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం చేసి వారికి అండగా నిలిచి వారి ఆకలి తీర్చాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆశ్రమాలకు వారి వారికి అవకాశం ఉన్నంత వరకు ఆర్థిక సహకారాన్ని అందించి.తోడ్పాటు నందించాలని అన్నారు,ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ శ్రీశైలం



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతి నిధి ఏప్రిల్ 23

గట్టుపల్ మండలం తెరటుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెర భూలక్ష్మమ్మ భర్త వదిలేయడంతో తన కూతురితో కలిసి చాలాకాలంగా తల్లి గారి ఇంటి వద్ద కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతుంది. కూతురు పెళ్లికి చేతిలో చిల్లిదవ్వలేక ఇబ్బందులు పడుతుండగా వారి బాధను అర్థం చేసుకొని స్పందించిన వీర మల్ల యాదయ్య కుమారుడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం 50 వేల రూపాయల నగదును అందజేశారు. గ్రామస్తులు సర్పంచ్ నీ అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మలిగ శ్రీశైలం, సింగం వెంకటేశం, మాజీ ఎంపిటిసి గౌరిగ సత్తయ్య, సిపిఎం నాయకులు కట్ట నరసింహ, మాజీ ఉప సర్పంచ్ గిరి నరసింహ,గిరి సత్తయ్య, ఇంద్రారెడ్డి,, కట్ట వెంకటేశం, తలారి సాయిలు, పగిళ్ల నరేష్ ,నాగుల గాని శ్రీనివాస్ గ్రామ పెద్దలు ఉన్నారు.

## చిలుకూరి అక్షర వెంకటేశ్వరని అభినందించి శాలువాతో సన్మానం

### దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెరిసిన విద్యార్థిని
### ఎంపీసీ విభాగంలో 982/1000 చాటిన చిలుకూరి అక్షర వెంకటేశ్వర



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యని అభ్యసించిన పట్టణానికి చెందిన చిలుకూరి వెంకటేశ్వర్లు జ్యోతిల కుమార్తె చిలుకూరి అక్షర వెంకటేశ్వరని ఎంపీసీ విభాగంలో 982/1000 సాధించడం పట్ల విద్యార్థినిని బుధవారం పట్టణానికి చెందిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యదర్శి ( ప్రింట్ మీడియా ఇంచార్జ్ )ముసిని అంజన్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చాలని భవిష్యత్తులో సైతం ఉన్నత లక్ష్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నీలగిరి వార్త, సూర్యాపేట:-

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 2025 - 2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు మిరియాల సుధాకర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ సర్వీస్ సెంటర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేటకు నన్ను అధ్యక్షునిగా, కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికారులకు, లయన్స్ సభ్యులకు, లయన్స్ పెద్దలకు ఎన్నిక కొరకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శి గా గుండా లక్ష్మయ్య కోశాధికారి గా పాశం అనంత రావు ఉపాధ్యక్షులుగా ఈగ దయాకర్ గుప్తా, ఎర్రంశెట్టి ఉపేందర్, జాయింట్ సెక్రెటరీగా చీకూరి కృష్ణ గౌడ్, మెంబర్ షిప్ చైర్మన్ గా మలీగి రెడ్డి కృష్ణారెడ్డి, సర్వీస్ చైర్మన్ గా కుమ్మరి కుంట్ల లింగయ్య, మార్కెటింగ్ చైర్మన్ గా శివరాత్రి రవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్గా వాంకుడోత్ వెంకన్న, స్కూల్



ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గా పుట్టా వెంకన్న, డయాబెటిక్ క్యాంపు చైర్మన్ గా ముద్ద బిక్షపతి యాదవ్, ఫండ్ రైజింగ్ చైర్మన్ గా అండే0 వెంకన్న, ఐ డొనేషన్ చైర్మన్ గా వెంపటి శబరి నాథ్, సోషల్ మీడియా చైర్మన్ గా మీలా వంశీ లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కమిటీకి ఎన్నికల అధికారులుగా పటేల్ నరసింహారెడ్డి, పెండెం చంద్రశేఖర్, ఉప్పల రాజేంద్రప్రసాద్ లు వ్యవహరించినట్లు తెలిపారు.

## పోరాటాల ద్వారానే స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలి

### మల్లు లక్ష్మి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు సెక్యులర్ శక్తులను ఐక్యం చేయాలి.పోరాటాల ద్వారానే సిపిఎం స్వతంత్ర బలాన్ని పెంచుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అమర వీరుల భవన్లో పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన నియోజక వర్గస్థాయి సమావేశం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు లక్ష్మి మాట్లాడుతూమతోన్మాద శక్తులు ఎదుర్కొనేందుకు సెక్యులర్ భావన గల వ్యక్తులను పార్టీలను ఐక్యం చేసుకొని పోరాడాలన్నారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే భాష, ఒకే మతం,ఒకఎన్నికఉండాలనిబిజెపి,ఆర్ఎస్ఎస్కళ్లు గొంటుందని వారి ఆటలు ఈ దేశంలో సాగమన్నారు. పార్టీ రానున్న మూడేళ్ల కాలంలో 15 అంశాలు తీసుకొని ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు ఇటీవల జరిగిన అఖిలభారత మహాసభ నిర్ణయాలు చేసిందన్నారు.దేశంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ ను ఒంటరి చేసేందుకు, వామపక్ష ఐక్యత పెంపొందించాలని, సెక్యులర్ శక్తులను ఐక్యం చేయాలని పార్టీ ముఖ్య కర్తవ్యంగా తీసుకుందన్నారు. దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చారన్నారు. మత విద్వేషాలకు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకం



గా పోరాడాలన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కనుకూలంగా ఈ దేశ ప్రధాని పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు, నాయక్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్.మాలోతు బాలు నాయక్, జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళ వెంకట చంద్ర, శీలం శ్రీను,ఎలక సోమయ్య గౌడ్,పాశం వెంకటనారాయణ, తుమ్మ కుమ్మయోన, రేపాకుల మురళి. తుమ్మల సైదయ్య, దోస్పాట్ బిక్షం, నరసింహచారి,రేపాకుల వీరస్వామి,మీగడ రాములు, ఎల్లంశెట్టి వీరస్వామి, చింతకాయల పర్వతాలు. వెంకటేశ్వర్లు, కిషోర్, వెంకటేష్ నాయక్, గోపరాజు. లక్ష్మయ్య, సైదులు. మీసాలవీరబాబు,దుగ్గి వేణు, ముసిని శంబయ్య, ఇంటి తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే ఉరితీసి చంపేయాలి

### బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కత్తి నాగబాబు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 23

మునగాల:జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టులకు కాల్చి చంపడం దారుణం అని కోదాడ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీప్రధానకార్యదర్శి కత్తి నాగబాబు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇది క్షమించారని నేరం భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల పొరపాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమయంతో



ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు.ఉగ్రవాద సంస్థలు ఇంకా ఎక్కడ లేకుండా ఏరి పారేయాలని కోరుతున్నాను దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కత్తి నాగబాబు కోరారు.

## వైభవంగా శ్రీ గోవిందరాజుల స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శ్రీశ్రీశ్రీ గోవిందరాజస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం స్థానిక కార్పొరేటర్ (27వ డివిజన్) చింతాకుల అనిల్ కుమార్ ధ్వజస్తంభ దాత కల్వచర్ల వంశీకృష్ణ , ఆలయ అర్చకుల ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ కుమార్ రథసారథుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవము దిగ్విజయంగా అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానికుల కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ముఖ్యంగా ధ్వజస్తంభాన్ని గోవిందరాజుల గుట్ట పైకి తీసుకు వెళ్ల డానికి కష్టనష్టాలను ,ఎండ తీవ్రతను, కూడా లెక్కచేయకుండా స్థానికులు, భక్తులు ,అర్చకులు వారి వారి పనులను అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించడం ద్వారానే ఇది సాధ్యమైందని కావున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని



కార్పొరేటర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు వేణు మాధవస్వామి ,వేణుస్వామి, శ్రీకాంత్ స్వామి, కిరణ్ స్వామి, అరుణ్ స్వామి, మనోహర్,భాషాపక సదానందం ,కొమ్ము రాజకుమార్, యాటా సత్యనారాయణ యాటప్రతాప్,సిరబోయినమహేశ్,సాగర్,ధనలక్ష్మి ,అరుణ, పద్మ శ్రీను,రాధాకృష్ణ ,పురజానులు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రముఖులతో రజతోత్సవ సభాస్థలి సందర్శించిన ఎంపి రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తదితర ప్రముఖులతో కలిసి ఎంపి రవిచంద్ర బుధవారం మధ్యాహ్నం ఎల్కతుర్తిలో రజతోత్సవ సభాస్థలిని సందర్శించారు.బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో పార్టీ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన భారీ బహిరంగసభ జరుగుతుంది.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు.ఇక్కడ కొనసాగుతున్న పనులు, వేదిక నిర్మాణం, వాహనాల పార్కింగ్ కోసం ఉద్దేశించిన స్థలాన్ని, లైటింగ్ ఏర్పాట్లను ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి,మాజీ మంత్రి దయాకరరావు తదితర ప్రముఖులతో కలిసి పరిశీలించారు,



పర్యవేక్షించారు, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప ముఖ్య మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు రెడ్యానాయక్,సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్,గండ్ర వెంకట రమణారెడ్డి,శంకర్ నాయక్, పార్టీ నాయకులు బాలమల్లు, గెల్లు శ్రీనివాస్ యాదవ్,వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి,రాఘవ,అమృత్ చౌహాన్, యాకూబ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 25న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

### అన్ని గ్రామాల ప్రజలు రైతులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలి
### తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 23



మునగాల: మండల కేంద్రంలోనితేది 25.04.2025 శుక్రవారం నాడు ఉదయం 08.30 గంటలకు జిల్లా పరిషత్ హైస్కూల్ మున గాల నందు, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతిచట్టం 2025గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని స్థానిక మండలతహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు,ఈసదస్సుకు గౌరవ కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఎన్. ఉత్తమ్ పద్మావతిరెడ్డి,మరియుజిల్లాకలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, హాజరవుతారని, కావున మునగాల మండలం లోని అన్నిగ్రామాల ప్రజలు,రైతులు,ప్రజాప్రతినిధులు మరియు మీడియా మిత్రులు హాజరై,ఈయొక్క భూభారతి చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయగలరని ఓ ప్రకటనలో కోరారు.

## జనసేన పార్టి ఆధ్వర్యంలో నివాళి




నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

కాశ్మీర్లోని పహేల్గం లో టూరిస్ట్ లపై జరిగిన ఉగ్రవాదుల జరిపిన కాల్పులలో మరణించిన వారికి జనసేన పార్టి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టి నాయకులు సైదులు యాదవ్, షేక్ హసన్ మియాలు మాట్లాడుతూ ఉగ్రవాదుల జరిపిన ఈ దాడి హేయమైనదని, త్వరలో మూల్యం చెల్లించక తప్పదని తెలియజేశారు. ఈ దాడిలో గాయలైన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు.గోపి మహేష్, రవి, ఆదిత్య. చారీ. అల్లా వుద్దిన్.ఉదయ్,సాయిపలువురుకార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ ఉద్యోగులు, అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లాల పర్యటన భాగంగా సూర్యాపేట జిల్లాలో గల విశ్వనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు దుపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వలివేటి వీరభద్ర శర్మ, సాగర్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది తో కలిసి 2025 ఉగాది టూ ఉగాది నూతన డైరీని బుధవారం రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ఇరవై ఒక్క జిల్లాల పర్యటన జరిగిందని ఇంకా 12 జిల్లాల పర్యటన చేయాల్సి ఉందని చెప్పారు. పర్యటనలో భాగంగా వివిధ దేవాలయాల ఉద్యోగులను కలుసుకొని వాళ్ల సమస్యలు తెలుసుకొని కొన్ని సమస్యలను దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకపోతూ ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. (జిఐఎ) ద్వారా వేతనాలు తీసుకునే అర్చక ఉద్యోగులు అదేవిధంగా ధూపదీప నైవేద్యార్చకులు వారి వేతనాలు సకాలంలో రావడంలేదని ఆవేదన వెలిబుచ్చుతున్నారని వారి సమస్యలను ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేయడం జరుగుతుందని ఉపేంద్ర శర్మ పేర్కొన్నారు.

## ఉగ్ర దాడులను నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ





, జమ్ము కాశ్మీర్లో జరిగిన హిందువులపై దాడిన నిరసిస్తూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి క్యాండిల్ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడిలో మృతులకు నివాళులర్పించారు.

# 32వ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో

### ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లోని స్థానిక ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని 7వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గారు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశనుండే మేధోశక్తి పెంపొందించుకోవాలని సూచించారు, ఉపాధ్యాయులను గౌరవించి విద్య బుద్ధిపై శ్రద్ధచూపల్లని అన్నారు, మీరంతా బాగా చదువుకొని మీ పాఠశాలకు తల్లితండ్రులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మరియు సమాజానికి మంచి పెరు ప్రతిష్టలు తీసుకరావలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల బృందం, తదితరులు, పాల్గొన్నారు..

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట నీలగిరి వార్త.

బుదవారం పర్వతగిరి మండల కేంద్రంలో చెనిమాల పుష్ప నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు భోజనం చేశారు. అన్నదాత సుఖీభవ అని దీవిస్తూ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీరను బహుమానంగా సమర్పించగా, ఎమ్మెల్యే ఇంటి ఆడపడుచుల కట్నం పెడుతూ వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యు పి ఎస్ సి సివిల్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయి శివాని సన్మానించిన 28వ డివిజన్ బిజెపి రాష్ట్ర నాయకులు గందె నవీన్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బుధవారం యు పి ఎస్ సి సివిల్స్ భారత దేశం లో 11వ ర్యాంక్ సాధించిన ఇట్టబోయిన సాయి శివాని తల్లి తండ్రులు ఇట్టబోయిన రాజు రజితను ర్యాంకు సాధించిన సందర్భంగా 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యం లో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన లింగం, నీలం సుధాకర్, బైరి అఖిల్, రంజిత్, ఆశ్లేష్, పవన్ పాల్గొనారు.

# పట్టణంలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, హెూర్డింగ్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ,,,, హెూర్డింగ్ లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని %ూబ్రా% తెలిపారు....

# హిందువులపై మారణకాండను హిందుస్థాన్ సహించదు

### పహల్గామ్ దాడులను మరువం.

### తీర్చుకుంటాం ప్రతీకారం ఇది తథ్యం!

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

పహల్గాం విషాద ఘటనపై వరంగల్ లో బీజేపీ జిల్లా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ శాంతి ప్రదర్శన పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి దేశ హృదయాన్ని కలిచివేసింది. మానవత్వం లేని మృగాలు చేసిన ఒక పిరికిపందల చర్య ఇది పర్యాటకులపై జరిగిన ఈ అమానుష దాడిలో 27 మంది అమాయక హిందువులు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం దురదృష్టకరం, బాధాకరం.ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, వారి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద ఘటనను తీవ్రంగా ఖండించారు. బుధవారం సాయంత్రం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి పాపయ్యపేట చమన్ వరకు మౌనంగా చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీ దేశమంతటా చలించిపోయేలా చేసింది. ఈ శాంతి ప్రదర్శనలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తమ ఆవేదనను వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడు తూ ఇలాంటి పిరికిపందల దాడులతో భారత్‌ను భయపెట్ట లనుకోవడం పిరికిపందుల చర్య అన్నారు. మోదీ సర్కార్ ఎప్పటికీ కవ్వింపు చర్యలను సహించదు. దేశ భద్రతపై గట్టి స్థానంలో ఉంది. ప్రతి అమాయక ప్రాణం వెనుక న్యాయం నిలబడే వరకు కేంద్ర ప్రభుత్వం నిద్రపోదు. తప్పకుండా మూల్యాన్ని చెల్లించుకోవాల్సిందే అన్నారు.

ఇది కేవలం దాడి కాదు, ఇది మానవత్వాన్ని చీల్చే ప్రయత్నం. దేశం మొత్తంగా ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఇలాంటి ఘటనలపై ఏ ఒక్క భారతీయుడు కూడా ఊరుకోదని గంట రవికుమార్ వ్యాఖ్యానించారు.పాకిస్తాన్ లో రాజకీయంగా, ఆర్థికంగా అస్థిరత ఉన్నప్పటికీ, ఆ దేశం తమ అంతర్గత వైఫల్యాలను ధ్వంసకాండాలుగా మారుస్తూ భారత్ పై కుట్రలు చేస్తున్నది. కానీ భారత్ సహనం, శక్తి, సంఘీభావం కలగలిసిన దేశం. ఈ దేశ పౌరుల మీద దాడి జరిగితే నిశ్శబ్దంగా ఉండే దేశం కాదు. ఇప్పటికే పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అధ్వాహ్నం అయింది. ఇక ఇప్పుడు మళ్ళీ దాడులతో రెచ్చగొట్టే తమ పతనాన్ని తామే రచ్చించుకున్నారు అన్నారు. ఈ దేశంలోని కొంతమంది ముస్లింలు కూడా ఈ దాడుల విషయంలో మౌనంగా ఉండడం సరైనది. చెప్పాలంటే బాధను కలిగిస్తుంది. సేవ్ పాలస్తిన అన్న మేధావులు ఈరోజు మౌనంగా ఉండటంతో వారు అంతర్గత ఉగ్రవాదులుగా మారారు. అలంటి వాళ్ళను కూడా గుర్తించి, వాళ్లకు బుద్ధి చెప్పి తీరుత మని అన్నారు.ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఐక్యంగా నిలవాలని ఈ ర్యాలీ గళం విప్పింది. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# పైప్లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి

ఇల్లందు పట్టణంలో 600 మి.మి వ్యాసం కలిగిన పిసిసిపి పైప్ లైన్ లీకేజ్ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైప్లైన్ లో లీకేజ్ కారణంగా ఇల్లందు (69), గార్ల(78), బయ్యారం(89) మండలాల్లోని మొత్తం 236 హ్యాబిటేషన్‌లలో నీటి సరఫరాకు అంతరాయం కలిగిం దని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ సిబ్బంది మొత్తం యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. ప్రజలందరికీ గ్రామ పంచాయతీల ద్వారా తాత్కాలికంగా బోర్వెల్, ఓపెన్ వెల్ ఇతర మార్గాల ద్వారా త్రాగునీటినీ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరితగతిన పైప్ లైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధించాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ ను ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి ధర్నా

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి



ఇల్లందు మున్సిపాలిటీ, గ్రామాల్లో ప్రజా సమస్యలను నెల రోజులపాటు అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపాలిటీ, ఎండిఓ ఆఫీస్ ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించి అనంతరం ఎండిఓ ధన సింగ్, మున్సిపల్ మేనేజర్ అంకుష్ షావలి కి పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షులను జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి చూప లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. సిఎస్పి బస్తీ, రాజీవ్ నగర్ శివారు గుడిసె వాసులకు ఇంటి నెంబర్లు త్రాగునీరు కరెంటు ఇందిరమ్మ ఇల్లు తదితర సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు పైలెట్ ప్రాజెక్టు కింద పూబెల్లి గ్రామంలో ఎంపిక చేసి అక్కడ అర్హులైన వారికి పదిమందిని కూడా ఈ పథకంలోకి తీసుకోకపోవడం సరికాదన్నారు. పూబెల్లి గ్రామంలో ఇసుకను దళారులు తోడుకుపోతున్నారని ఆ ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఉపయోగించాలన్నారు. పూసపల్లి ఓసి ఎక్స్టెన్షన్ పేరుతో అక్కడ ఇండ్ల నిర్మాణాన్ని చిన్నచిన్న మరమ్మత్తులు కూడా చేయకుండా సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అక్కడ నిర్వాసితులకు 2023 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. తిలక్ నగర్, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, డ్రైనేజీ పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధి దీపాలు అమర్చాలని అన్నారు. పట్టణ మండల కేంద్రంలో కోతులు కుక్కలు పందులు దోమల బెడదను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, సుల్తానా, ఆలేటి సంధ్య, మాదారపు వెంకటేశ్వర్లు, కోడం బోస్, కల్లేపల్లి మరియా, ఆర్ బిజె రాజు, రాజ మొగిలి, కడారి వెంకటమ్మ, వీరభద్రం, వెంకన్న, కోటమ్మ, నీలారాణి, మన్యం మమత, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో సమావేశమైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ గారితో సహ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల బృందం మల్లు రవి నాయకత్వంలో గాంధీభవన్ లో సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ తో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కూడా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి ని కలసిన వారిలో ఉన్నారు.

# నేడు మామునూర్ కేంద్రకారాగారంలో నిరుపయోగ వస్తువుల బహిరంగ వేలం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసులు హైదరాబాద్ వారి ఆదేశానుసారం వరంగల్ కేంద్రకారాగారం, జిల్లా సబ్ జైళ్ళాధికారి కార్యాలయంకు చెందిన నిరుపయోగ కరమైన వస్తువులను ఈనెల 24న (నేడు) ఉదయం 11 గంటలకు వరంగల్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ వారి సమక్షంలో మామునూర్ కేంద్రకారాగారంలో బహిరంగ వేళం ద్వారా విక్రయించబడునని ఆసక్తిగల వ్యక్తులు బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా వరంగల్ కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి కళాసాగర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




హనుమకొండ నీలగిరి వార్త.

జమ్ము కశ్మీర్ పెహల్గంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాద్యులు అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ బుధవారం వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్ లో ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సభ్య సమాజం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తోందని,ఇది సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు.అమాయక ప్రజల పై జరిగిన ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అమాయకుల ప్రాణాలు తీయడం పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. ఉగ్రదాడులను ఖండిద్దాం, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదాలు చేసారు. కార్యక్రమంలో సంస్థ బాద్యులు మొహమ్మద్ సిరాజుద్దీన్, ఆచార్య సురేష్ లాల్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఆచార్య కొక్కొండ విజయ బాబు, ఘంటా రామిరెడ్డి, డాక్టర్ కే అనితా రెడ్డి, పగడాల సరళ, కాజీపేట పురుషోత్తం, నిమ్మల శ్రీనివాస్,మహేందర్ సింగ్, గజవెల్లి రామ్ నర్సింహస్వామి, బిటవరపు శ్రీమన్నారాయణ, రెహమాన్, పిట్టల మధుసూదన్, నల్ల లక్ష్మీనారాయణ,సుఫియాన్,ఇనుగుర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టం చారిత్రాత్మకం

### నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై వర్ధన్నపేట, పర్వతగిరి లలో జరిగిన అవగాహన సదస్సులలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు.

వర్ధన్నపేట నీలగిరి వార్త.

రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కేంద్రంలోని ఏబీఎన్ ఫంక్షన్ హాల్ లో, పర్వతగిరి మండలం కేంద్రంలోని పిఏసీఎస్ భవనంలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధిం చిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు మా ట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దా లన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూ భారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.

రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమ స్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుం డా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్క రించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు.భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని,తద్వారావాటిపరిష్కారానికిచర్యలుచేపడతారని అన్నారు.

భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హరైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు.ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించనుందని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు.

భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు




వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు, ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో ప్రతిరోజు రెండు మండలాల చొప్పున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా నీటిపారుదల అధికారి శంకర్, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు గౌస్ హైదర్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు విజయ్, వెంకటస్వామి, ఎంపిడివో లు వెంకటరమణ, శంకర్, పిఏసీఎస్ చైర్మన్లు గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికీ సామాజిక సేవ శిక్ష 28 మందికి జరిమానా



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి లో, వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ %ఖూా% శ్రీ %ట%. సత్యనారాయణ %ూజూ% గారి పర్యవేక్షణ లో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడిన(30) మంది వ్యక్తులను, గౌరవ మేజిస్ట్రేట్ శ్రీ అబ్బోజు. వేంకటేశం ఎదుట హాజరు పరచగా, %=%1.రుద్ర బోయిన ప్రశాంత్ %ం/శీ%, రాములు, %ఖస్త్రవ%.25,వృత్తి. డ్రైవర్ %తీ/శీ% రంగాపురం,వరంగల్,%=%2.లాల నర్సింగ్ ప్రసాద్ %ం/శీ% బాలాజీ ప్రసాద్, %ఖస్త్రవ%.40,వృత్తి. పెయింటర్,%తీ/శీ% కాశిబుగ్గ, వరంగల్ లకు (2) జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలు కు పంపి, మిగత (28) మంది వ్యక్తులకు 35,400/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (02) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 2,000/- రూపాయల జరిమానా ను విధించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వేములవాడలో బీజేపీ నేతల కొవ్వొత్తుల ర్యాలీ

### పాకిస్తాన్ డౌన్ డౌన్.. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ వేములవాడలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్య కర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజర య్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు "పాకిస్తాన్ డౌన్ డౌన్", ఉ గ్రవాదం నశించాలి" అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాద చర్యను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు ఇదే సమయం లో పర్యటకుల ఆత్మకు శాంతి కలగాలంటూ మౌన ప్రార్థన చేశారు. పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రధాన వీధుల గుండా సాగి అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి విశేష స్పం దన లభించింది జమ్మూ కాశ్మీర్ పహాల్గాం ఘటనలో ఇప్పటివరకు 28 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. మృతుల్లో పర్యటకులతో తో పాటు సాధారణ పౌరులు ఉన్నట్లు సమాచారం బీజేపీ నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదానికి పూర్తి ముగింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత భద్రతా బలగాలు ధైర్యంగా ఎదుర్కొంటున్నాయనీ దేశ ప్రజలు వారి పట్ల సంఘీభావం చాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సంటి మహేష్ పిన్నింటి హనుమన్లు సగ్గు రాహుల్ కట్కామ్ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ రేగుల శ్రీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## పీఎం సూర్యగర్ పథకంలో భాగంగా మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పీఎం సూర్యగర్ పథకంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరి గింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో జిల్లాలోని 5000 పైగా జనాభా కలిగిన 19 గ్రామాలను 2011 జనాభా లెక్కల ప్రతిపదికన పి ఎం సూర్య గర్ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయడం జరి గిందని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాలకు తదుపరి కాంపిటీషన్ తేదీ నుండి 6 నెలలు తర్వాత మోడల్ సోలార్ విలేజ్ 19 గ్రామాల నుండి ఒక మోడల్ సోలార్ విలేజ్ ను ఎంపిక చేయడం జరుగుతుందను తెలిపారు. తర్వాత కేంద్ర నిధులతో ఎంపిక చేయబడ్డ గ్రామంలో ప్రభుత్వ భవనాలకు, స్ట్రీట్ లైట్లకు వాటర్ పంప్ సెట్స్ లకు మొదలగు వాటికి సోలార్ సిస్టంలను ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ సమావేశంలో వి. విక్టర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ , కామారెడ్డి.బాదావత్ చందర్, సీఈవో జిల్లా పరిషత్, కామారెడ్డి.
బి రవి కాంత్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, కామారెడ్డి.ఎన్. శ్రావణ్ కుమార్, ఎస్ ఈ, టి జి ఎన్ పి డి సి ఎల్, కామారెడ్డి ఈ. రమణ, జిల్లా మేనేజర్, టిజి రెడ్కో కామారెడ్డి మరియు నిజామాబాద్. కే. మురళి, డిస్టిక్ పంచాయతీ అధికారి, కామారెడ్డి.

## ఘనంగా నిర్వహించుకున్న 45వ వార్షికోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




### ముఖ్య అతిథిగ శ్రీ జిన్నా సత్యనారాయణ రెడ్డి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు

చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి అలాగే విద్యా విషయక విషయాలు విద్యార్థులు ప్రదర్శనతో ఆకట్టుకొన్నారు ఈ సందర్భంగా ఈ విద్యా సంబలో జరిగిన వార్షిక పరీక్షల ఫలితాలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో గెలిచిన విదార్థులకు మెడల్సి అతిథులచే అందించడం చరిగింది ఈ సందర్భంగ ప్రధానవక్తగా వచ్చేసిన జిన్నా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శిశు మందిరాలు క్రమశిక్షణ నేర్పడంలో ప్రముఖపాత్ర పోషిస్తాయని ఇలాంటి పాఠశాలలో చదవడం మీ అదృష్టమని పిల్లలందరు మంచి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పిల్లలను సోషల్ మీడియానికి దూరంగ ఉంచి, పుస్తకాలను చదవడం అలవాటు చేయాలని, పిల్లును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల తో పాటు తల్లితండ్రులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. అలాగే శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల సంస్కృతికి సాంప్రదాయాలను నైతిక విలువలను నేరిస్తు విద్యార్థులను ఉత్తను పౌరులుగ తెలిసారు. ఎదుగుతున్నారని ఈ కార్యక్రమంలో శ్రీ దిన్నా సత్యనారాయణరెడ్డి బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ బోయినిపల్లి పాఠశాల అధ్యక్షులు యాచమనేని శ్రీనివాస్ పాఠశాల కార్యవర్గం మోటూరి మధు కోశాధికరి మంచాల కైలాసం కొమురవెల్లి శ్రీనివాస్ చిలుక గట్టు తల్లితండ్రులు విద్యార్థులు పూరవిద్యార్థులు ఆచార్యులు పాల్గొన్నారని తెలిపారు.

## "అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ : తాండ్ర వినోద్ రావు





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుం డా అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపో వడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు.
ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్నిముందుకుతీసుకెళ్తోందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33% మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు.
జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతా రామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏను గుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెం కటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి

### దేశ ప్రజల హృదయాన్ని కలిసి వేసింది.

### బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రవెల్లి ప్రదీప్ రావు.



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

మానవత్వం లేకుండా తీవ్రవాదులు చేసిన దాడి చాలా దారుణం. పర్యాటకులపై జరిగిన ఈ అమానుష దాడిలో 27 మంది అమాయక హిందువులు ప్రాణాలు కోల్పో వడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం దురదృష్ట కరం, బాధాకరం. నేడు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి పాపాయిపేట చమన్ వరకు నిర్వహించిన కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు . ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి దేశ ప్రజలపై ఎటువంటి ఉగ్రదాడి జరగలేదు, ప్రజలను కంటికి రెప్పలా కాచుకుంటూ వచ్చారు ప్రధాని మోదీ గారు.. ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీర్ లో శాంతిభద్రతలు వెల్లివిరి సాయి, బిజెపి కేంద్ర ప్రభుత్వం కల్పించిన సురక్షితమైన వాతావరణం, చేపట్టిన అద్భుతమైన అభివృద్ధితో కాశ్మీర్ ప్రజలు పర్యాటక - వాణిజ్య - వ్యాపారాలను చేసు కుంటూ ఆనందంగా ఉండడాన్ని జీర్ణించుకోలేక ఈ ఉ గ్రదాడికి తెగబడ్డారు తీవ్రవాదులు.
అమాయకపు ప్రజలపై జరిపిన ఈ దాడిని ఊరికే వదిలే ప్రసక్తే లేదు, పాకిస్తాన్ - ఉగ్రవాదులు దీనికి తగిన భారీ మూల్యం తప్పక చెల్లించుకుంటారు! ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, బాకం హరి శంకర్ తదితర బిజెపి నాయ కులు, కార్యకర్తలు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తుల రాలిని విజయవంతం చేశారు.

## జోరుగా మద్యం బెల్ట్ షాపుల దందా


- గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు.
- పుట్టగొడుగుల్లో వెలుస్తున్న బెల్ట్ షాపులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సదాశివ నగర్ మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులో మద్యం దందా జోరుగా సాగుతుంది. అక్రమ మద్యం బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన అధికారులు సిబ్బంది లోపాయకారిగా బెల్టు షాపులో నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్ షాపుల్లో నిర్వాకులు నుంచి అధికారులు సిబ్బంది నెలవారి మామూలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు కిక్కు ఫుల్లుగా కనిపిస్తుంది. గ్రామాల్లో చూసిన ఏ తండాలో చూసిన బెల్టు షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు తనిఖీలు చేయవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. వివిధ గ్రామంలోని బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస వద్దు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత మద్యానికి బానిస నేరస్తులతో మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్ట్ షాపుల్లో నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో అంతరాయం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి డిఎస్పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది. సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు కట్టుబడి పని చేయాలి. రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి.
విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు.
నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితకి లోబడి వుండాలని, గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ విషయంలో ఎస్ఓపి తప్పకుండా పాటించాలి అనే విషయాలపై తగు సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ తో త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియాగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలి. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛందంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఐపిఎస్, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐ లు మరియు ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఘటన బాధాకరం

### వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

జమ్మూ కాశ్మీర్ ఫైల్గాం లో జరిగిన ఉగ్ర ఘటన చాలా బాధాకరమని గతంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని. క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని నగరంలోని హంటర్ రోడ్డు సాయి నగర్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ దాడి మూలాలను వెతికి గట్టి ఉగ్రవాదులకు జవాబు ఇవ్వాలని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు.

## డీఈవో అశోక్‌కు కామారెడ్డి ఇన్‌ఛార్జి బాధ్యతలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాద్ డీఈవో అశోక్‌కు కామారెడ్డి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. దీంతో బుధవారం ఆయన విధుల్లో చేరారు. కామారెడ్డి డీఈవో రాజు వచ్చే నెల 10 వరకు సెలవుపై వెళ్లారు. అప్పటివరకు ఇన్‌ఛార్జి డీఈవోగా అశోక్ కొనసాగనున్నారు.

## ఉషోదయ విద్యా సంస్థల విజయ కేతనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో బోధన్ ఉషోదయ జూనియర్ కళాశాల మరియు ఉషోదయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారు. ఉ షోదయ విద్యా సంస్థల చైర్మన్ సూర్య ప్రకాష్ , డైరెక్టర్ దుష్యంత్ మాట్లాడుతూ.. స్టేట్ మార్కులతో సత్తా చాటారని విద్యార్థులు నిరంతర శ్రమతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



సీనియర్ ఎంపీసీలో
ఎం హర్షిత 995/1000,
సిహెచ్. పూజిత 993/1000,
ఎం సాయి చరణ్ 992 / 1000,
కే.ఓంకార్ 991/1000,
ఎం. భాగ్య శ్రీ 990/1000,
సీనియర్ బైపిసి లో
అయేషా జరీన్ 991/1000,
అధీభ అమ్రీన్ 989/1000,
సల్మా తాబాస్సుమ్ 988/1000,
సీనియర్ సి ఈ సి లో
అమీనా బేగమ్ 977/1000,
సీనియర్ ఎం ఇ సి
జూనియర్ ఎం పి సి లోలి
కె.హర్షిత 468/470,
అధిన నాజ్ 466/470,
ముదాసీర్ 464/470,
జూనియర్ బైపిసి లో
ఖాన్స బతుల్ 437/440,
ఆఫీయ బేగం 436/440,
తహూర తక్మీన్ 435/440,

జూనియర్ సి ఈ సి లో
ఫిరదౌస్ జాన్ 491/500,
జి.సూరజ్ 481/500
జూనియర్ ఎం ఈ సి
ఎ.శాలిని 487/500,
ఎం డి యుసుఫొద్దీన్ 929/1000,
హుమెర జహాజ్ 486/500,
పై విద్యార్థులను కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్ , డైరెక్టర్ దుష్యంత్ , ప్రిన్సిపాల్స్
ఆనంద రెడ్డి , ప్రసాద్ అభినందించారు.

## కాశ్మీర్లోని పాహెల్గాం దాడిని ఖండించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నీలగిరి వార్త :-



జమ్ము కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం పహెల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించిన తెలంగాణ టూరిజం డెవల ప్మెంట్ కార్పొరే షన్ చైర్మన్ ఉ ప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనికి కారకులైన ఎవరిని వదిలి పెట్టొద్దని తెలిసిన వెంటనే దిగ్భ్రాంతికి లోనయ్యా నని కేంద్ర ప్రభుత్వం బాధ్యు లైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ గుప్తా తెలియజేయడం జరిగింది.